
ప్రజాశక్తి
బుధవారం 19 నవంబర్ 2025 5
అనంతపురం





గుంతకల్లు డీఎస్పీ కార్యాలయం వద్ద పోలీసులతో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు



పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి బాబా రథోత్సవం

శతసాయి ఉత్సవం

వైభవంగా సత్యసాయి బాబా జయంత్యుత్సవాలు

బాబా బంగారు విగ్రహంతో రథోత్సవం

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరు

నేడు పుట్టపర్తికి ప్రధాని నరేంద్ర మోడీ

ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతిధి
పుట్టపర్తి రూరల్

శ్రీ సత్యసాయి బాబా శతయజయంతి వేడుకలు పుట్టపర్తిలో అంగరంగ వైభవంగా జరగుతున్నాయి. రథోత్సవంతో ఉత్సవ వేడుకలు మంగళవారం నాడు మొదలయ్యాయి. ప్రముఖులు, ప్రజప్రతినిధులు, దేశ విదేశాల నుంచి వచ్చిన బాబా భక్తుల నడుమ రథోత్సవం కనులపండువగా సాగింది. వెండి రథంపై సత్యసాయి బాబా 9 కేజీల బంగారు విగ్రహ ఉత్సవమూర్తిని పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. సత్యమ్మ దేవాలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం బాబా ఉత్తర గోపురం వరకు కొనసాగింది. రథోత్సవానికి ముందుబాగాన కోలాటాలు, కళాజాత, కీలుగుర్రాలు, డప్పు, మంగళ వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రథోత్సవ వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్, సవిత, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె.రత్నాకర్ దంపతులు, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీ మురళీ మోహన్, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ పాల్గొన్నారు. వెంకయ్య నాయుడు, మంత్రులు సత్యసాయి ట్రస్టు సభ్యులతో కలిసి రథాన్ని లాగి రథోత్సవాని ప్రారంభించారు. రథోత్సవం వేడుకను తిలకించేందుకు పుట్టపర్తి ప్రజలతో పాటు దేశ, విదేశాల్లోని బాబా భక్తులు పెద్ద సంఖ్యలో పుట్టపర్తికి విచ్చేశారు. సాయికుల్వంత్ హాలులో సత్యసాయిబాబా మహాసమాధిని వెంకయ్యనాయుడు, మంత్రులు, ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు.

ఏర్పాట్లు పూర్తి


ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఈ పర్యటనకు రాష్ట్రం నుంచి నోడల్ అధికారులుగా కృష్ణబాబు, వీరపాండియన్‌తోపాటు పుట్టపర్తి కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్‌లు పర్యవేక్షిస్తున్నారు. ఏర్పాట్లు ఎంత వరకు వచ్చాయన్నది మంగళవారం నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత పర్యవేక్షించారు. బహిరంగ సభ జరుగుతున్న హిల్ వ్యూ స్టేడియంలో ఎక్కడా ఎటువంటి ఆటంకాలు లేకుండా జరిగే విధంగా ఏర్పాట్లు ఉండాలని అధికారులకు సూచించారు.

పుట్టపర్తికి చేరుకున్న ప్రముఖులు

సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ బుధవారం విచ్చేస్తున్న సందర్భంగా మంగళవారం నాడే ప్రముఖులు పుట్టపర్తికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం పుట్టపర్తికి చేరుకున్నారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా విచ్చేశారు. వీరితోపాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విచ్చేశారు. అదే విధంగా సినీ నటి ఐశ్వర్యరాయ్, ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండుల్కర్ పుట్టపర్తికి చేరుకున్నారు. ఈసందర్భంగా వారు బాబా సమాధిని దర్శించుకున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బుధవారం జరిగే బాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొననున్నారు. వీరితోపాటు రాష్ట్ర మంత్రులు పలువురు ఇప్పటికే పుట్టపర్తికి చేరుకున్నారు.



బాబా మహాసమాధి దర్శనానికి వెళ్తున్న వెంకయ్య నాయుడు



సచిన్ టెండుల్కర్‌తో మంత్రులు లోకేష్, పయ్యావుల కేశవ్



బాబా మహాసమాధి వద్ద నివాళి అర్పిస్తున్న ఐశ్వర్యరాయ్

ప్రధాని పర్యటనకు సర్వం సిద్ధం

సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం పుట్టపర్తికి విచ్చేయనున్నారు. ఆయన పర్యటన సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. సత్యసాయి బాబా వందవ జయంతి ఈనెల 23వ తేది జరుగనుంది. ఈ సందర్భంగా గడిచిన వారం రోజులుగా ఉత్సవాలు పుట్టపర్తిలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పెద్దఎత్తున ప్రముఖులు పుట్టపర్తికి విచ్చేస్తున్న విషయం తెలిసిందే. బుధవారం రోజు ప్రధాని నరేంద్ర మోడీ పుట్టపర్తికి విచ్చేయనున్నారు. ఉదయం 9.30 గంటలకు ఆయన పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారు. ఆయనకు స్వాగతం పలికేందుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితరులు మంగళవారం సాయంత్రానికే పుట్టపర్తికి చేరుకున్నారు. స్వాగత కార్యక్రమాలు పూర్తయిన తరువాత నేరుగా ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ హాలులోని ఆయన మహాసమాధిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉదయం 10 గంటలకు సందర్శించనున్నారు. అనంతరం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు హిల్‌వ్యూ స్టేడియంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ సందర్భంగా సత్యసాయి బాబా జీవితం, బోధనలు, శాశ్వత వారసత్వాన్ని స్మరించేందుకు రూపొందించి స్మారక నాణెం, తపాల స్టాంపుల సమితిని విడుదల చేస్తారు. అనంతరం ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 12.30 గంటల్లోపు ఈ కార్యక్రమాన్ని ముగించుకుని పిఎంకిసాన్ పథకాన్ని ప్రారంభిం చేందుకు తమిళ నాడులోని కోయం బత్తూరుకు ప్రధాని బయలుదేరి వెలుతారు.

వైసీపీ నాయకుడు వెంకట్‌రెడ్డి అరెస్ట్

ప్రజాశక్తి - తాడిపత్రి రూరల్ / గుంతకల్లు

వైసీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకట్ రెడ్డిని రూరల్ పోలీసులు మంగళవారం హైదరాబాదులో అదుపులోకి తీసుకున్నారు. పరకామణి కేసులో కీలక అధికారిగా ఉన్న ఏవీఎస్‌ఒ సతీష్ కుమార్ మృతిపై వెంకట్ రెడ్డి ఓ డిబేట్లో మాట్లాడినందుకు ఈ అరెస్టును చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే అరెస్ట్ అనంతరం వెంకటరెడ్డిని రోడ్డు మార్గాన గుంతకల్లు డీఎస్పీ కార్యాలయానికి తరలించారు. సమాచారం అందుకున్న వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి, ఇతర నాయకులు డి.ఎస్.పి కార్యాలయానికి చేరుకున్నారు. డి.ఎస్.పి కార్యాలయానికి చేరుకున్నారు. స్థానిక నాయకులు కార్యకర్తలు కూడా విషయం తెలియగానే భారీ సంఖ్యలో డిఎస్పి కార్యాలయానికి చేరుకోగా పోలీసులు వారిని అడ్డుకున్నారు మీడియాను సైతం లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు.విచారణ అనంతరం కారుమూరు వెంకటరెడ్డిని న్యాయమూర్తి హాజరు పరుస్తారని తెలిసింది. సతీష్ కుమార్ అనుమానాస్పద మృతిపై తాడిపత్రి రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

టీటీడీసీలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టి మరికొంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సీడాప్ వారి ఆధ్వర్యంలో నగరంలోని పంగల్ రోడ్ లో ఉన్న టీటీడీసీ సెంటర్ లో నిర్వహిస్తున్న స్కిల్ కాలేజ్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టీటీడీసీ పరిసరాలను, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. శిక్షణ ప్రాముఖ్యత, నైపుణ్యం విశిష్టత గురించి వివరించారు. శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థుల నుంచి శిక్షణ ఎలా ఉంది, భోజనం, వసతులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరంకలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ కాలంలో ఏకాగ్రత వహించి శిక్షణ తీసుకొని ఉపాధి పొంది స్వశక్తి మీద నిలబడి తల్లిదండ్రులకు బాసటగా నిలవాలని, పదిమందికి ఆదర్శప్రాయంగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ సంస్థ పథక సంచాలకులు టి.శైలజ, జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పి.సూర్యనారాయణ, డిపిఎం ఫైనాన్స్ సత్యనారాయణ, ఏపీఎం శ్రీనివాసులు, డిఎస్‌టిఒ ప్రతాప్ రెడ్డి, సిడాప్ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కనాటి నీరుపోస్తున్న కలెక్టర్

అరటి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

టన్ను రూ. 15 వేలతో కొనుగోలు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

అరటి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, టన్ను రూ.15వేలతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక గణేనాయక్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అరటి చీని, మొక్కజొన్న,పత్తి రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మారుస్తామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు హామీలకే పరిమితమయ్యాయని విమర్శించారు. గత ఏడాదిలో హార్టికల్చర్ ఎన్ క్లేవ్ సైతం నిర్వహించి ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రచారం చేశారన్నారు. అంతేకాకుండా ఐదేళ్ల ప్రగతిలోనూ ఉద్యానవన పంటలే ప్రధానమైన లక్ష్యంగా పెట్టుకుని దిగుబడులు రెండింతలు చేస్తామని ప్రకటించారన్నారు. ఆచరణలో చూస్తే పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఉద్యానవన రైతులు దిక్కులు చూసే పరిస్థితి నెలకొందన్నారు. మొన్నటి వరకు చీనీ రైతులు ఇదే రకంగా ఇబ్బందులు పడ్డారని ఇప్పటికీ చీనికి సరైన ధర మార్కెట్లో లేదని అన్నారు. ఇప్పుడు తాజాగా అరటి పంటనుకొనే నాధుడు లేక చెట్లపైనే కాయలు మాగిపోతున్నాయన్నారు. ఒకవేళ ఎక్కడైనా కొన్నా టన్ను రెండు వేలు కూడా ధర ఉండటం లేదన్నారు. జిల్లాలో సుమారు 37 వేల ఎకరాల్లో అరట పంట సాగు అయిందని ఏడాదికి సగటున 32 లక్షల టన్నుల వరకు దిగుబడి వస్తుందని చెప్పారు. తుఫాన్లు వచ్చినా రైతులు పంటను రక్షించుకున్నారని దిగుబడులు కూడా ఆశాజనకంగా వచ్చాయని అన్నారు. పంట బాగొచ్చిందనుకుంటే కొనేవారు లేక రైతులు దిక్కుతోచనిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జిల్లాలో సాగుచేసిన 75 శాతం పంట కోత దశలో ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వీటి కొనుగోలుకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేసి టన్ను రూ.15వేలతో తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యాన శాఖ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో అరటి తోటలు పరిశీలించి జరిగిన నష్టం ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. నష్టపోయిన ప్రతి అరటి రైతుకూ టన్ను రూ.15 వేలకు, మొక్కజొన్న పంటను క్వింటా 2,400 రూపాయలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పత్తి కేంద్రాలను కూడా వెంటనే ప్రారంభించి క్వింటా పదివేల రూపాయలు కొనుగోలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల రంగయ్య, రామిరెడ్డి, నాగేంద్ర కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, బి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నార

20న జాబ్‌మేళా

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడప్, ఎఫ్.ఎకాలజీ సెంటర్ సంయుక్తంగా ఈనెల 20న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి.వి.ప్రతాప రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురంలోని ఉప్పరపల్లి రోడ్డు, ఆర్డీటీ స్టేడియం దగ్గర ఎఎఫ్ ఎకాలజీ సెంటర్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేళాలో 10 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. కనీస విద్యార్హత పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ ఫెయిల్/పాస్ అయిన 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు హాజరుకావచ్చునని తెలిపారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎడిసిసి బ్యాంకు అభివృద్ధే లక్ష్యం

మార్చి నాటికి రూ.2500 కోట్ల టర్నోవర్

చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి



ప్రజాశక్తి-అనంతపురం

ఎడిసిసి బ్యాంకును అభివృద్ధి వైపుగా నడిపించడమే ప్రధాన అజెండాగా సమిష్టి కృషి చేస్తున్నామని ఎడిసిసి సహకార బ్యాంకు ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బ్యాంకు పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా యావత్ సిబ్బంది కృషితో అభివృద్ధి వైపు నడిపడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయన్నారు. మార్చినాటికి రూ.2500 కోట్ల టర్నోవర్‌తో రాష్ట్రంలో అత్యున్నత స్థానంలో నిలిపేందుకు కసరత్తు చేస్తున్నామని వివరించారు. ప్రధానంగా డిపాజిట్ల పెంపు, ఒటిఎస్ ద్వారా బ్యాంకు పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం ఎన్‌పిఎ 12 శాతంగా ఉందని.. దీన్ని ఐదు శాతానికి తగ్గించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్‌పిఎలో ఉన్న రూ.175 కోట్ల ఒటిఎస్ ద్వారా వసూలు చేసేందుకు సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఈనెల 24న విజయవాడలో దీనిపై కసరత్తు చేసి డిసెంబర్ 1 నుంచి ఒటిఎస్‌కు వెళ్లనున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు రూ.2027.77 కోట్ల టర్నోవర్ జరిగిందని మార్చినాటికి డిపాజిట్ల పెంపు, ఒటిఎస్ అమలు ద్వారా రూ.2500 కోట్లు లక్ష్యం చేరుతామన్నారు. ప్రధానంగా క్షేత్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిసిసిబి అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర మంత్రి అమిత్‌షా ముఖ్యమంత్రి చంద్రబాబు డిసిసిబి బలోపేతానికి క్షేత్రస్థాయిలో ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి వైపు నడిపిస్తున్నట్లు వివరించారు.

పురాతన కారాగారం ముస్తాబు పనుల పరిశీలన

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నవంబర్ 19 నుంచి 25 వరకూ జరగనున్న ప్రపంచ వారసత్వ వారోత్సవాల భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరంలోని టవర్‌క్లాక్ కూడలి వద్ద ఉన్న పురాతన కారాగారాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా పనులను కమిషనర్ బాలస్వామి అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఇందులో భాగంగా కారాగారం చుట్టు పక్కల పిచ్చి మొక్కలు, పారిశుధ్య పనులతోపాటు పెయింటింగ్ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పావని, ఇఇ షాకీర్, డిఇ సత్యనారాయణ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కమిషనర్ బాలస్వామి

నాయకుల కంటే కార్యకర్తలే ముఖ్యం

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్- పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీకి నాయకుల కంటే కార్యకర్తలే ముఖ్యమని.. వారికి ఏ కష్టం వచ్చినా తాను ముందుంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మంగళవారం నగర శివారులోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన నూతన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర, కర్నూల్ అర్బన్ అథారిటీ ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా టిడిపి జెండాను ఎగురవేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కొన్ని కారణాల వల్ల అందరికీ అవకాశాలు రాకపోయి ఉండొచ్చని.. భవిష్యత్తులో అందరికీ న్యాయం చేసే బాధ్యత తనది అన్నారు. నాకు ఇక్కడ టికెట్ వచ్చినప్పుడు స్వపక్షంలో కొంతమంది వ్యతిరేకించారని, వైసిపి వారు ఏకంగా టపాసులు కాల్చి తమ విజయం ఖరారైందని ఆనందపడ్డారన్నారు. అయితే మీరు ముందుండి తనను గెలిపించారన్నారు. అంతేగాకుండా పార్టీకి ఏ కష్టం వచ్చినా తన భుజస్కందాలపై వేసుకుని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముందుకు నడిపిస్తున్నారన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు నమోదు చేయించారన్నారు. గతంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో కేవలం 23 వేలు మాత్రమే సభ్యత్వాలు ఉండేవని, కానీ ఇప్పుడు 78వేల వరకూ సభ్యత్వాన్ని తీసుకెళ్లారన్నారు. తాను కొత్తగా ఎమ్మెల్యే అయ్యానని.. చిన్నచిన్న పొరపాట్లు జరిగి ఉండొచ్చని, కొంత అవగాహన లోపంతో కూడా కొందరు ఇబ్బంది పడి ఉండవచ్చన్నారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు.



నూతన కార్యవర్గ కమిటీ సభ్యులతో ప్రమాణం స్వీకారం చేస్తున్న నాయకులు

దశలవారీగా శిల్పారామం అభివృద్ధి

రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ స్వామినాయుడు

ప్రజాశక్తి-అనంతపురం

దశలవారీగా నగర సమీపంలో ఉన్న శిల్పారామాన్ని అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ శిల్పారామం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ స్వామినాయుడు తెలిపారు. స్థానిక శిల్పారామాన్ని రెండు రోజులుగా పరిశీలిస్తున్న ఆయన మంగళవారం పచ్చదనం, పరిశుభ్రతపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిల్పారామం శాశ్వత సుందరీకరణ కోసం దశలవారీగా మెరుగుపరిచి అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే బోటింగ్, పార్కింగ్‌ల కోసం టెండర్ ఇస్తామన్నారు. రెండు నెలల్లోపు హ్యాండీక్రాఫ్ట్ మ్యూజియం, హ్యాండీక్రాఫ్ట్ సేల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. సందర్శకులను మరింత ఆకర్షించేలా ఫొటో షూట్ కోసం మరిన్ని అంబియన్స్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. పిల్లల కోసం ఫన్ ఎక్విప్‌మెంట్, గేమ్ జోన్స్ మరిన్ని తీసుకొస్తామన్నారు. లైటింగ్ మెరుగుపరిచి స్పీకర్లను ఏర్పాటు చేసి చక్కని సంగీతంతో సాయంకాలం సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందజేస్తామన్నారు. ప్రతి ఆదివారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను క్రమం తప్పకుండా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం అసిస్టెంట్ ఇంజినీర్ యశ్వంత్, పి.శివప్రసాద్‌రెడ్డి, అనంతపురం శిల్పారామం పరిపాలన అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.



శిల్పారామాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ స్వామినాయుడు

గొందిరెడ్డిపల్లి విఆర్‌ఒ సస్పెన్షన్

రాప్తాడు : మండలంలోని గొందిరెడ్డిపల్లి వీఆర్వో లక్ష్మీనారాయణ చౌదరిని సస్పెన్షన్ చేస్తూ కలెక్టర్ ఆనంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గొందిరెడ్డిపల్లి పొలం 103 సర్వే నెంబర్‌ని పిఒబి రిజిస్టర్‌లో పెట్టాలని అనంతపురం ఆర్డీవో కేశవనాయుడు ఉత్తర్వులు జారీ చేసినా పట్టించుకోకపోవడంతో లక్ష్మీనారాయణచౌదరిని సస్పెండ్ చేయడంతోపాటు తహశీల్దార్ విజయకుమారి, ఆర్‌ఐ కరుణాకర్‌కు షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

శిక్షణకు హాజరుకాని సర్పంచులు

ప్రజాశక్తి-యల్లనూరు

పంచాతీయ ఆదాయం, అభివృద్ధిపై మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి మండలంలోని సర్పంచులు ఎవరూ హాజరుకాకపోవడం గమనార్హం. మండలంలో 21 మంది సర్పంచులు ఉండగా ఒక్క చింతకాయమంద ఉప సర్పంచు మినహా ఎవరు హాజరు కాలేదు. చేసేది లేక పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. కాగా మండల వ్యాప్తంగా మెజారిటీ సర్పంచులు వైసిపికి చెందిన వారు ఉండగా మండలంలోని అధికారులు ఎలాంటి సమావేశం ఏర్పాటు చేయాలన్నా 'కత్తిమీద సాము'లా ఉందని చెప్పవచ్చు. మరోవైపు తమ తీర్మానాలకు విలువ లేనప్పుడు తాము ఎందుకు సమావేశాలకు రావాలని కొందరు సర్పంచులు మండి పడుతున్నారు



శిక్షణ తరగతులకు హాజరైన ఒకేఒక్క ఉప సర్పంచు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రారంభించాలి

ప్రజాశక్తి-రాప్తాడు


పోస్టర్లను విడుదల చేస్తున్న ఏపి బిల్డింగ్, అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ నాయకులు, కార్మికులు

కూటమి నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలని ఏపి బిల్డింగ్, అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా జిల్లా కార్యదర్శి మన్నీల రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఈనెల 20వతేదీన కలెక్టరేట్ ముందు నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన కరపత్రాలను మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కార్మికులకు ఉన్న సంక్షేమ వెల్ఫేర్ బోర్డును నిలుపుదల చేసి తీరని అన్యాయం చేసిందన్నారు. అయితే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుతం సిఎం, డిప్యూటీ సిఎంలు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ తాము అధికారంలోకి వస్తే తిరిగి పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. వెంటనే సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయడంతోపాటు సమస్యలు పరిష్కరించాలని నిర్వహించనున్న కలెక్టరేట్ వద్ద ధర్నాలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బ్రహ్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణకుమార్, భవన నిర్మాణ కార్మికులు సర్దార్, వెంకటేష్, రామలక్ష్మి, అలివేలమ్మ, రామాంజనమ్మ, సిఐటియు నాయకులు సుబ్బారావు, మల్లేష్, ప్రతాప్, లక్ష్మీనారాయణ, నారాయణస్వామి, అమర, తదితరులు పాల్గొన్నారు.

3, 4న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభలు

జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గిరి, పరమేష్

ప్రజాశక్తి-గుంతకల్లు

వచ్చేనెల 3, 4వతేదీల్లో గుంతకల్లులో నిర్వహించనున్న ఎస్‌ఎఫ్‌ఐ 33వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తరిమెల రవి, ఓతూరు పరమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక హంపిరెడ్డి భవనంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మాజీ నాయకులు, విశ్రాంత ప్రిన్సిపాల్ ఆర్‌కె.నాయుడు, సామాజిక కార్యకర్త ఉలిగప్ప కలిసి ఇందుకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్య పరిరక్షణ, విద్య ప్రయివేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలు నిర్వహించుకునేందుకు జిల్లా మహాసభలో ప్రణాళిక రూపొందించుకోనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్య రోజురోజుకూ నాశనం అవుతోందన్నారు. రాష్ట్రంలో రూ.6400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధన కోసం పోరాటం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో సంక్షేమ హాస్టళ్లు ధీనమైన స్థితిలో ఉన్నాయన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం లేక తాగడానికి మంచినీరు, మరుగుదొడ్ల సదుపాయం, ఇతర మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి విద్యార్థికీ నెలకు రూ.2వేలు మెస్‌బిల్లులు ఇవ్వాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో భోజనం చేయడానికి అవసరమైన భోజనశాల, మంచినీరు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని, జూనియర్ కళాశాలల్లో ఖాళీలు భర్తీ చేయాలని, గుంతకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా మహిళ హాస్టల్ ఏర్పాటు చేయాలని, పాలిటెక్నిక్ కళాశాలకు నూతన భవనం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నూతన ఐటిఐ భవనాన్ని నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో వీటితోపాటు అనేక సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు వైటిసి రమేష్, భీమేష్, శివ, వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శులు రషీద్, నవీన్‌యాదవ్, పట్టణ నాయకులు చిన్న, జాకీర్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.


గోడపత్రికలను విడుదల చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

రాయలసీమ నామకరణ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-తాడిపత్రి


కేక్ కోసి సంబరాలు చేసుకుంటున్న రాయలసీమ ఉద్యమకారులు

పట్టణంలోని యల్లనూరు రోడ్డులో ఉన్న రఫ్ కార్యాలయంలో రాయలసీమ ఉద్యమనేత తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి అధ్యక్షతన మంగళవారం రాయలసీమ నామకరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కోసం జై రాయలసీమ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఉద్యమకారులు పుట్లూరు భాస్కర్‌రెడ్డి, పాలగిరి రామ్మోహన్‌రెడ్డి, భాదర్, షేక్ ఇబ్రహీం, రామాంజనేయులు, కనకం నాగరాజు, మద్దిలా సూర్యప్రతాప్‌రెడ్డి, చింబిలి బాబ్జీనాయుడు, నూర్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

నేడు పిఎం కిసాన్ సొమ్ము విడుదల

ఆత్మకూరు : మండల వ్యాప్తంగా 7,074 మంది రైతులకు బుధవారం పిఎం కిసాన్ నిధులు ఖాతాలకు జమ కానున్నట్లు మండల వ్యవసాయ అధికారి పివి.జ్యోతికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు నేడు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకూ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో టివిల ద్వారా లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున ఆయా ప్రాంతాల్లో రైతులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్

ప్రజాశక్తి-శింగనమల

మొంతా తుఫాన్ వల్ల నష్టపోయిన వేరుశనగ, పత్తి, తదితర పంటలు సాగు చేసిన రైతులకు ఎకరాకు రూ.50వేలు చెల్లించి ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ కోరారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది రోజుల క్రితం కురిసిన వర్షానికి వేరుశనగ, పత్తి, కంది, తదితర పంటలు నష్టపోయాయన్నారు. కావున నష్టపోయిన రైతులకు రూ.50 వేలు ఇవ్వాలని విన్నవించారు. అలాగే రబి సీజన్‌లో రైతులు సాగు చేసేందుకు అలసంద, ఉలవ, పెసర, కొర్ర, జొన్న విత్తనాలను వందశాతం ఉచితంగా ఇవ్వాలన్నారు. అలాగే హెచ్చెల్సీ ద్వారా చివరి ఆయకట్టుకు నీరివ్వాలని, తరిమెల ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు రాత్రింబవళ్లు డాక్టర్లు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కోరారు. ఉల్లికల్లు ముంపు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు శ్రీనివాసులు, లక్ష్మీపతి, సూర్యప్రకాష్, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-శింగనమల

శింగనమలను బాల్య వివహాలు లేని నియోజకవర్గంగా నిర్మిందద్దామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణకుమారి అధ్యక్షతన బాల్య వివాహ నిరోధక చట్టం-2006, ఆంధ్రప్రదేశ్ మోడల్ రూల్స్ 2023పై బాల్య వివాహ నిరోధక అధికారులకు మంగళవారం ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించాలన్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు బాల్య వివాహాల శాతం తగ్గిందని, అయినా ప్రతి అధికారి సామాజిక బాధ్యతగా భావించి ఒక్క బాల్య వివాహం జరగకుండా అవగాహన కల్పించాలన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ అందరి అధికారుల సహకారంతో మహిళా శిశు సంక్షేమ శాఖ బాల్యవివాహాల నిరోధనకు పని చేస్తుందన్నారు. డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ శ్రీదేవి మాట్లాడుతూ మిషన్ శక్తిమిషన్ వాత్సల్య పథకాల ద్వారా బాలలు, మహిళలకు అనేక సేవలు అందిస్తున్నట్లు వివరించారు. అనంతరం ఛైల్డ్ హెల్ప్‌లైన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ కె.కృష్ణమాచారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బాల్య వివాహ నిరోధక చట్టంపై వివరించారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, నాయకులు

ఈ కార్యక్రమంలో శింగనమల, నార్పల, ఉరవకొండ సిడిపిఒలు చల్లా లలితమ్మ, భారతి, శ్రీదేవి, ఎంపిడిఒ భాస్కర్, వెటర్నరి డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ దండు శ్రీనివాసులు, సింగిల్‌విండో ప్రెసిడెంట్ గుర్రం లక్ష్మీనారాయణ, ఛైల్డ్ హెల్ప్‌లైన్ కృష్ణమాచారి, ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్‌వైజర్లు కల్పన, వాణిశ్రీ, కౌసల్య ధనలక్ష్మి, నేతాజీ, టిడిపి నాయకులు డేగల కృష్ణమూర్తి, గోరంట్ల మారుతీనాయుడు, బోయ సత్యనారాయణ, చలమయ్య, ఆదినారాయణ, కాయల రమణయాదవ్, కాయగూరల సత్యనారాయణ, రాగే పరశురాముడు, నారాయణస్వామి, బండి పరశురాముడు, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కార్తీక్‌కుమార్‌రెడ్డికి కన్నీటి వీడ్కోలు

ప్రజాశక్తి-బెలుగుప్ప


డాక్టర్‌కు నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌గా పని చేస్తున్న కార్తీక్‌కుమార్‌రెడ్డి ఆదివారం కన్నీటి వీడ్కోలు పలికారు. కార్తీక్‌కుమార్‌రెడ్డి బంధువులతో కలిసి పంపనూరు సుబ్రమణ్యేశ్వర స్వామిని దర్శించుకుని తిరిగి వస్తూ కాలువలో స్నానం చేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి మంగళవారం మృతిచెందిన విషయం తెలిసిందే. దీంతో ఆయన అంత్యక్రియలను స్వగ్రామం దుద్దేకుంట గ్రామంలో నిర్వహించారు. తహశీల్దార్ బి.అనిల్‌కుమార్, ఎంపిపి పెద్దన్న, వైస్ ఎంపిపి తిమ్మప్ప, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, వైసిపి నాయకులు సూరి, తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఆర్ట్స్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

అనంతపురం : నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో బీఎస్సీ, బిఎ, బిబిఎ కోర్సులకు సంబంధించి స్పాట్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ పి.పద్మశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు కళాశాలలో అడ్మిషన్స్ సెక్షన్‌నుగానీ, సంబంధిత విభాగంలోగానీ ఈనెల 21వ తేదీలోగా సంప్రదించాలని కోరారు.

క్రీడల్లో రాణించిన వేపరాల విద్యార్థులు

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని వేపరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల, డివిజినల్, జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో విజయాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ మేనేజమెంట్ కమిటీ సభ్యులు, స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యుల సహకారంతో క్రీడా మైదానం ఏర్పాటు చేయించుకుని క్రీడల్లో శిక్షన పొందినట్లు తెలిపారు.

వైసిపి కార్యకర్త మృతికి నివాళి

శింగనమల : అనారోగ్యంతో మృతిచెందిన మండలంలోని నాయనవారిపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త సాకే నాగన్నకు ఆ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి నివాళులర్పించారు. ఇందులో భాగంగా గ్రామానికి వెళ్లి కార్యకర్త మృతదేహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. తర్వాత కుటుంబ సభ్యులను ఓదార్చారు.

మాతా శిశు మరణాలు సంభవిస్తే చర్యలు : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి- అనంతపురం

జిల్లాలో మాతాశిశు మరణాలు సంభవిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఇబి.దేవి హెచ్చరించారు. అక్టోబర్ మాసంలో జిల్లాలో జరిగిన మాతాశిశు మరణాలపై మంగళవారం స్థానిక కార్యాలయంలో వైద్యులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా డి.హీరేహాల్ కురుబ కాలనీకి చెందిన షేక్ తస్లీమాభాను, గడేహోతూరు బిసి కాలనీకి చెందిన యాదవుల కవిత మరణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ మాతాశిశు మరణాలను నివారించాలన్నారు. లేనిపక్షంలో అందుకు కారకులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల ఇన్‌ఛార్జి అధికారి విష్ణుమూర్తి, మత్తు మందు నిపుణులు డాక్టర్ నవీన్‌కుమార్, చిన్నపిల్లల నిపుణులు డాక్టర్ రవికుమార్, దినకర్, సుజాత, టి.సుజాత, స్త్రీవైద్య నిపుణులు డాక్టర్ నిసార్‌బేగం, డిపిఎం ఓ.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ నారాయణస్వామి, పిఒఎన్‌సిడి, ఆర్‌బిఎస్‌కె, డిపిహెచ్‌ఎన్ ప్రమీలాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ

పట్టాదారు పాసుపుస్తకం పోయినది

ఉరవకొండ మండలంలోని మోపిడి గ్రామానికి చెందిన హరిజన చిన్న సంజప్ప S/o మారెప్పకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకం పోయినది. సర్వే నెంబర్ 33-A.C-2-08, పట్టాదారు పాసుపుస్తకం నెంబర్ 186 గల పాసుపుస్తకాన్ని మా పొరపాటు వలన మా తృపిదము వలన పోగొటుకున్నాము.లభించిన వారు ఉరవకొండ తహసిల్దార్ కార్యాలయంలో అందజేయగలరు.

సిఒపిడి బాధితులకు మెరుగైన జీవన ప్రమాణాలు

డాక్టర్ రంగు సుధీంద్ర



ప్రజాశక్తి-అనంతపురం

సిఒపిడి బాధితులకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పిస్తున్నట్లు డాక్టర్ అనంతపురం లక్ష్మీ వెంకటేశ్వర చెస్ట్ అండ్ అలర్జీ ఆసుపత్రి డాక్టర్ రంగు సుధీంద్ర తెలిపారు. నేడు సిఒపిడి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ పపంచవ్యాప్తంగా ధూమపానం, ఇంట్లో పొగ, వాతావరణ కాలుష్యం, వృత్తిపరమైన ధూళి, వాయువుల కారణంగా సిఒపిడి వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఎంతోమంది వ్యాధిని గుర్తించక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. అలాంటి రోగులకు ప్రపంచ సిఒపిడి దినోత్సవాన్ని పురస్కరించుకుని సలహాలు సూచనలు అందజేశారు. సిఒపిడి అనేది శ్వాసనాళాలు (బ్రాంకైటిస్, బ్రాంకియోలిటిస్), అల్వియోలై (ఎమ్ఫిసీమా)లో ఏర్పడే అసాధారణతల వల్ల శ్వాస సంబంధిత లక్షణాలు (శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, ఎక్కువగా గళ్ల ఉత్పత్తి,) కలిగే దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి అన్నారు. ఈ వ్యాధి జన్యు-పర్యావరణ పరస్పర చర్యలు, పర్యావరణం, కాలం, ఊపిరితిత్తుల అభివృద్ధిని ప్రభావితం చేస్తాయన్నారు. ఇలాంటి వ్యాధిపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం, నిర్ధారణ, చికిత్స, నివారణ మార్గదర్శకాలను రూపొందించడం కోసం గోల్డ్ అనే సంస్థను ప్రారంభించినట్లు తెలిపారు. బాధితులకు మెరుగైన జీవన నాణ్యత అందించడమే లక్ష్యంగా గోల్డ్ పని చేస్తోందన్నారు. సరైన అవగాహన, వైద్య మార్గదర్శకాలు, పొగాకు పొగను నివారించడం, కాలుష్య కారకాలకు గురికావడాన్ని తగ్గించడం, జీవనశైలి మార్పులతో సిఒపిడి ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు.

పంట నమోదు ప్రక్రియలో చేర్పులు, మార్పులు

గుత్తి : రైతు సేవాకేంద్రాల్లో రైతులు పంట నమోదు ప్రక్రియలో చేర్పులు, మార్పులు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి ముస్తాక్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు సాగు చేసిన పంటల వివరాల జాబితాలను రైతు సేవాకేంద్రాల్లో ప్రచురించామన్నారు. జాబితాను పరిశీలించి రైతులు మార్పులు ఉంటే ఆర్‌ఎస్‌కె సిబ్బందితో కలిసి సరిచేసుకోవాలని సూచించారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : RAYADURG
O.S.No. 77/2023

Between:

G. ESWAR REDDY & ANOTHER ...**Plaintiffs**

AND

N. SIDDAPPA & ANOTHER ...**Defendants**

NOTICE

To,

1) Nayakula Siddappa, S/o Hanumanthappa, R/o. Bellary Road, Near Petrol Pump, Rayadurg town, Ananthapuramu Dist.,
2) Nayakula Savithramma, W/o. Pennappa, R/o. Maremma Temple Street, Rayadurg town, Ananthapuramu Dist.

Please take notice that the above named plaintiffs have filed the above suit against you for recovery of money and the same is posted to 03.12.2025 for your appearance. So you are hereby directed to appear before the above Court at 10-30 A.M. on 03.12.2025 either in person or through the Counsel without fail, with all documentary evidence on which you propose to defend in the above matter. If you fails to appear on that day you will be set ex parte and the matter will be determined ex parte.

(By order of the court)
SRI C. NAGARAJU,
Smt. B. MAMATHA,
Advocates, Rayadurg.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION): GOOTY
E.P.21/2022 O.S.137/2015

Between:

K.Sreenivasulu ...**Decree Holder**

V/s

R.Rangaswamy ...**Judgment Debtor**

వేలం ప్రకటన

డిక్రీ హెూల్డర్ కు రావలసిన E.P మొత్తము వసూలు చేయుటకు గానూ JDrకు చెందిన షెడ్యూల ఆస్థిని పై కోర్టుయందు 04-12-2025 వ తేదీన ఉ.10-30 గం.ల నుండి సా 05:00 గం.ల లోపు బహిరంగముగా వేలం వేయుదురు. కొనదలచిన వారు కోర్ట్ వారి షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచును.

SCHEDULE

House plot no.25 along with newly constructed (going on) situate in Gooty Municipality near D.No.7-961 in S.R.D. of Gooty and R.D. of Anantapuramu.

Babu	Sy.no	Extent	Heet	Shara
Govt. Dry	577-D2	A.0-03C	0-022	Pedda Kunta chenu
	578-C2	A.2-38C paiki A.0.05 1/2 C		

With the following measurements:
East-West: 60 feet (18-20M)
North-South: 40 feet (11.83M)
And bounded as follows.
East- 33 feet road left for the plots
West- House of Dorai and plots of others
North- Plot no.24 of E.Narayana Swamy
South- House plot no.26
Market Value : 81,98,630-00
DHr Value : 10,00,000-00
Amina Value : 1,50,00,000-00

(By order of the court)
G.SREEKANTH REDDY
Advocate for DHr

గుంతల రోడ్లకు మరమ్మతులు చేయాలి

బొమ్మనహాల్ : మండల కేంద్రంలోని మారుతీనగర్‌లో కణేకల్-బళ్లారి ప్రధాన రహదారిపై పడిన గుంతలకు మరమ్మతులు చేయాలని వైసిపి కన్వీనర్ వన్నల్లు రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం గుంతలు పడిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడా గుంతలు రోడ్లు లేవని ప్రచారం చేసుకుంటున్న కూటమి నాయకులు ఒక్కసారి మండలంలోని రహదారులను చూడాలని సూచించారు. బొమ్మనహాల్ మండలం కర్ణాటక సరిహద్దున ఉండటంతో పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై గుంతలను పూడ్చాలని కోరారు.


గుంతల రోడ్డును చూపుతున్న వైసిపి కన్వీనర్, ఉప ఎంపిపి రమేష్

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి


ఒటిపిఆర్‌ఐ డైరెక్టర్ జివి.సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఒటిపిఆర్‌ఐ డైరెక్టర్ జివి.సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జెఎన్‌టియు అనుబంధ తైల సాంకేతిక, ఔషధ పరిశోధనా సంస్థ, జాతీయ సేవా పథకం విభాగం సంస్థ సంచాలకులు నేతృత్వంలో బుక్కరాయసముద్రం మండలం రేకులకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా దాదాపు వంద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24వతేదీ వరకూ ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సి.గోపీనాథ్, రేకులకుంట సర్పంచు కె.నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణను జయప్రదం చేద్దాం

ప్రజాశక్తి-గుత్తి


మాట్లాడుతున్న వైసిపి నాయకులు

వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామని వైసిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సివి.రంగారెడ్డి, వైసిపి పట్టణ కన్వీనర్ కె.మధుసూదన్‌రెడ్డి, నాయకులు డి.హుస్సేన్‌పీరా, ఖాజామైనుద్దీన్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి పంచాయతీ రాజ్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా బుధవారం గుత్తిలోని గాంధీ కూడలి వద్ద కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వి.వరదరాజులు, వాల్మీకి శివ, వెంకటసుబ్బయ్య, వెంకటరమణ, వైసిపి నాయకులు గురుప్రసాద్ యాదవ్, ఎం.రంగస్వామి, బి.రమేష్‌రెడ్డి, ఎ.దస్తగిరి, వై.రామసుబ్బారెడ్డి, మల్లికార్జున, డిష్ అన్వర్, రఘునాథ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేక దాడులు

తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని

ప్రజాశక్తి-అనంతపురం



తనను రాజకీయంగా ఎదుర్కోలేక వరుస దాడులకు దిగుతున్నారని తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. మూడునెలల కాలంలో ఇప్పటికి రెండు పర్యాయాలు తన వాహనాలపై దాడులు జరిగాయన్నారు. వైసిపి అల్లరిమూకలు దొడ్డిదారిలో దాడులకు దిగుతున్నారన్నారు. ప్రశ్నిస్తే భౌతిక దాడులకు దిగడం మంచిది కాదన్నారు. జిల్లాకేంద్రంలోని మాజీమంత్రి, మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే హోదాలో ఆస్తులను కూడగట్టుకున్న ముఖ్యనేతలే ఈ దాడులకు ఆజ్యం పోస్తున్నారు వాపోయారు. పోలీసుల దర్యాప్తులో నిజ నిర్ధారణ జరిగిన తర్వాత తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కారుపై దాడి చేసిన వారిపై నాలుగవ పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ ప్రసాద్‌కు పిర్యాదు చేసినట్లు చెప్పారు.

డ్రిప్ మంజూరులో జాప్యం తగదు


మాట్లాడుతున్న రఘునాథ్‌రెడ్డి

అనంతపురం : రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న డ్రిప్‌ను జాప్యం లేకుండా రైతులకు అందించాలని ఎపి ఎంఐపి పీడీ రఘునాథ్‌రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఎంఐ ఇంజినీర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మార్చినాటికి లక్ష్యం చేరేలా కంపెనీలతో సమన్వయం చేసుకుని రైతులకు డ్రిప్పు పరికరాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిడి ధనుంజయ, సూపరింటెండెంట్ వరప్రసాద్, ఎంఐ ఇంజినీర్లు కరుణ, శంకర్‌రెడ్డి, అశ్విని, శైలజ, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


మృతిచెందిన ఆదికేశవ

బుక్కరాయసముద్రం : ఐచర్ వాహనం ఢీకొనడంతో యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని చెన్నంపల్లి-వెంకటాపురం గ్రామాల మధ్యలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని రెడ్డిపల్లికి చెందిన మల్లికార్జున కుమారుడు ఆదికేశవ (23) కూలిపని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఈనేపథ్యంలో సొంత పని నిమ్మితం వెళ్తున్న ఆదికేశవను మండలంలోని చెన్నంపల్లి-వెంకటాపురం గ్రామాల మధ్య ఐచర్ ఢీకొనడంతో తీవ్రంగా గాపయడ్డాడు. గమణించిన స్థానికులు పోలీసులకు సమచారం ఇవ్వడంతో సిఐ పుల్లయ్య, సిబ్బందితో చేరుకుని క్షతగాత్రుడిని అనంతపురం ఆసుపత్రికి తరలించారు. అక్కడ మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విషం కలిపిన నీరు తాగి 20 మేకలు మృతి


మృతిచెందిన మేకలు

బెలుగుప్ప : విష కలిపిన నీరు తాగి 20 మేకలు, ఒక పొట్టేలు మృతిచెందిన ఘటన మండల పరిధిలోని వీరాంజనేయ కొట్టాల గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. మేకల కాపరి సంజీవులు రోజూ మాదిరి గ్రామ శివారులోని తోటలోకి మేపునకు తీసుకెళ్లాడు. అయితే అప్పటికే యూరియా కలిపిన నీటిని మేకలు, పొట్టేలు తాగడంతో 20 మేకలు, ఓ పొట్టేలు మృతి చెందినట్లు తెలిపారు. వెంటనే పశు వైద్యాధికారి మంజునాథ్‌కు సమాచారం అందించగా ఆయన ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతిచెందిన విలువ సుమారు రూ.రెండు లక్షలు ఉంటుందని బాధిత కాపరి వాపోయాడు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరాడు.

విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లాకేంద్రంలోని లైబ్రరీలో విద్యార్థులకు మంగళవారం చిత్రాలేఖనం పోటీలు పోటీలు నిర్వహించారు. పోటీలను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ, డిప్యూటీ లైబ్రేరియన్ పి.కమ్మన్న, సహా గ్రంథాలయాధికారి డి.గోవిందు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ శ్రీరాములు, కళారత్న రామలింగమయ్య, మహేష్, సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాజు, రామాంజినమ్మ, జిఎం బాషా, కిరణ్, జీవన, బాలచంద్ర, ఇందిరమ్మ, ఉజ్జనేశ్వరి, శివమ్మ, శిరీషా, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని గ్రంథాలయాధికారి ఎర్రిస్వామి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి మాట్లాడుతూ వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలతో విద్యార్థుల్లో చిన్నతనం నుంచే పోటీతత్త్వం అలవడుతుందన్నారు.

డి.హీరేహాల్ : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి హెచ్.ఉషారాణి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షాజీబా, శోభ, జయలక్ష్మి, వీణమ్మ, వాణిశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

యల్లనూరు : గ్రంథాలయ వారోత్సవాల్లో మంగళవారం స్థానిక జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వభహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, లైబ్రేరియన్, జయరాం, విద్యార్థులు పాల్గొన్నారు.


అనంతపురంలో వ్యాసరచన పోటీలకు వచ్చిన విద్యార్థులతో అతిథులు

గుంతకల్లు : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, బి.శ్రీనివాసులు, వై.వెంకటేశ్వర్లు, జ్యోతి, కృష్ణకుమారి, గ్రంథాలయ అధికారిణి సుజాత, రికార్డ్ అసిస్టెంట్లు హేమలత, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఎల్‌ఎం బాలుర పాఠశాలలో గ్రంథాలయాధికారి హెచ్.రామాంజనేయులు ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎస్.సి.ప్రేమావతమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారుల చేతిలో మహిళ మృతి

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండలకేంద్రానికి చెందిన మహిళ వడ్డీవ్యాపారుల దాడిలో మృతిచెందింది. ఈఘటనకు సంబంధించిన పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు.. శాంతమ్మ అనే మహిళ మండలకేంద్రంలోని దొరిగల్లు రోడ్డు స్టేట్ బ్యాంకు దగ్గర టి స్టాల్, కూల్ డ్రింక్ షాపు నడుపుతోంది. వీరు తమ అవసరార్థం అనంతపురం నవోదయ కాలనీ కి చెందిన రామకృష్ణ అనే వ్యక్తి దగ్గర 30 వేలు రూపాయలు10రూపాయల వడ్డీ కి తీసుకున్నారు. అప్పు చెల్లింపు విషయంపై మంగళవారం మండలకేంద్రంలో శాంతమ్మ, అమె భర్తను రామకృష్ణకు చెందిన మనుషులు నిలదీశారు. ఈ విషయంలో వారి మధ్య తోపులాట జరిగి ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో శాంతమ్మ మృతిచెందింది. ఆమె భర్తకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అధికారులు రాజకీయాలకు అతీతంగా పని చేయాలి

రాయదుర్గం : మండలంలోని అధికారులు రాజకీయ పార్టీలకు అతీతంగా పని చేయాలని భారత జాతీయ కాంగ్రెస్ రాయదుర్గం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌని ప్రతాపరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. సోమవారం డి.హీరేహాల్ మండల ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒతోపాటు సిబ్బంది అంతా టిడిపి మండల కన్వీనర్‌గా ఎంపికైన కాదలూరు మోహన్‌రెడ్డిని శాలువాలతో సత్కరించారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇలాంటి సన్మానాలు చేస్తే ప్రజానీకానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాజ్యాంగ ఉల్లంఘన బాధాకరం

ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటూ ప్రభుత్వ కార్యాలయంలోని రాజకీయ నాయకుడికి సన్మానం చేసి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డి.హీరేహాల్ ఎంపిడిఒ కార్యాలయంలో పని చేసే ఎంపిడింతోపాటు సిబ్బంది రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కి పార్టీ ప్రతినిధిగా ఎన్నికైన వ్యక్తిని సన్మానించడం బాధాకరమన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రోడ్డు మరమ్మతులు

పామిడి : పామిడిలో చాలాకాలంగా నిర్లక్ష్యానికి గురైన సిఎస్ఐ చర్చి, ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌కు వెళ్లే రోడ్డుకు టిడిపి నాయకులు మరమ్మతులు చేయించారు. గతంలో రోడ్డు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించి ఎమ్మెల్యే తనయుడు, పామిడి ఇన్‌ఛార్జి ఈశ్వర్‌కు సమస్యను చెప్పడంతో ఆయన ఆదేశాల మేరకు.. గుత్తి మార్కెట్ యార్డు వైస్‌ఛైర్మన్ కొట్టం మాలిక్ పర్యవేక్షణలో రోడ్డుకు గరుసు తోలించి చదును చేయించారు.

సీనియర్ జర్నలిస్టు జాకబ్ మృతి

పలువురు సంతాపం

ప్రజాశక్తి-హిందూపురం

జర్నలిజంలో గత 40 ఏళ్లుగా పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ జాకబ్ మంగళవారం మృతి చెందారు. ఈయన మృతికి పలువురు జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. ఓడిసికి చెందిన జాకబ్ పలు పత్రికలలో జర్నలిస్టుగా పనిచేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రిక రంగంలో ప్రత్యేకమైన ముద్ర వేసుకున్నారు. ఈయన పత్రికా రంగంలో దాదాపు 40 ఏళ్లుగా కొనసాగారు. జాకబ్ మృతి వార్త తెలుసుకున్న ఉమ్మడి అనంతరం జిల్లా జర్నలిస్టులు జాకబ్ మృతదేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అప్రతిష్టపాలు చేస్తే సహించం

బేడ బుడగ జంగం సంఘం పెద్దలు

ప్రజాశక్తి-గుంతకల్లు

కులాన్ని అప్రతిష్టపాలు చేసి భ్రష్టు పట్టించాలని చూస్తే సహించేది లేదని బేడబుడగ జంగం కులపెద్దలు కౌన్సిలర్ చిన్నం పెద్ద వెంకటేశ్వర్లు, పెద్ద పుల్లన్న, చంద్ర, కె.గిడ్డయ్య, రామలింగ హెచ్చరించారు. మంగళవారం స్థానిక కథల వీధిలోని శ్రీమారెమ్మ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ కాలనీకి చెందిన రుద్రాక్షల మారెన్న పెద్ద కూతురు, అల్లుడు రమేష్ దంపతుల మధ్య విభేదాలు వస్తే కులపెద్దలుగా తాము సర్ది చెప్పి పంచాయితీ చేసి రమేష్ కుటుంబాన్ని కలిపామన్నారు. అయితే రమేష్ అతని మామ రుద్రాక్షాల మారెన్నతో విభేదాల కారణంగా రమేష్ మూడునెలల క్రితం బయటికి వెళ్లాడన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న బేడ బుడగ జంగం సంఘం పెద్దలు

అంతటితో తాము వారి కుటుంబం వ్యవహారంలో జోక్యం చేసుకోలేదన్నారు. ఈనేపథ్యంలో మారెన్న కులాన్ని కాదని రాజకీయ నాయకులు, ఇతరులను ఆశ్రయించారన్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్న టిడిపికి చెందిన బొట్టు కుళ్లాయప్ప, ఇందిరమ్మ తాము రూ 10 లక్షలు అడిగామని అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా కులం నుండి బహిష్కరించామని, లేనిపోని అబాండాలు వేస్తూ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం బాధాకరమన్నారు. కేవలం డబ్బు కోసమే వారు అనవసరపు ఆబాండాలు వేస్తున్నారన్నారు. కావున అధికారులు స్పందించి కులాన్ని అసుపాలు చేస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో చిన్నం పెద్ద యల్లప్ప, పెద్ద పుల్లన్న, ఎర్ర ఆంజనేయులు, బి.చంద్ర, రామలింగ, తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పెంపొందించడానికి కృషి

ప్రజాశక్తి-నార్పల



మాట్లాడుతున్న నార్పల ఎంపిడిఒ మమతాదేవి

ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటడంతోపాటు సంరక్షించి పర్యావరణాన్ని పెంపొందించుకుందామని ఎంపిడిఒ మమతాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సర్పంచులు, ఉపసర్పంచులు, కార్యదర్శులకు పర్యావరణ పరిరక్షణపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణకు పచ్చదనాన్ని పెంచాలన్నారు. కావున చెట్లను నరకకుండా మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి శ్యామల, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శేషారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుభాన్, జూనియర్ అసిస్టెంట్ రవీందర్‌రెడ్డి, టైపిస్ట్ జగన్నాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, వెంకటరమణ, పరుశురాం, గోపాల్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డి, లక్ష్మీదేవి, రాజేశ్వరి, కీర్తన, సింధుజా, గౌతమి, కుళ్లాయప్ప, చంద్రమాధవరెడ్డి, సర్పంచులు, సుప్రియ, నాగన్న, రాంభూపాల్‌రెడ్డి, కుళ్లాయిరెడ్డి, రామాంజనేయులు, రామాంజినమ్మ, రమణకుమారి, నారాయణమ్మ, స్వప్న నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బొమ్మనహాల్ ఎంపిడిఒ విజయభాస్కర్

బొమ్మనహాల్ : పంచాయతీలకు నిధుల సేకరణపై మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా పంచాయతీల అభివృద్ధికి ఎలా నిధులు సేకరించాల్లో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ విజయభాస్కర్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్‌లేని వాహనాలపై చర్యలకు వినతి

ప్రజాశక్తి-రాయదుర్గం

నియోజకవర్గ వ్యాప్తంగా ఫిట్‌నెస్ లేకుండా, నిబంధనలు పాటించకుండా నడపబడుతున్న ప్రయివేటు బస్సులపై చర్యలు తీసుకోవాలని ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. ఈమేరకు మంగళవారం స్థానిక కార్యాలయంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారి విశ్వనాథరెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు కుమార్, నాగయ్య, రాజు తరుణ్, మున్న, హరికృష్ణ, భాను ప్రకాష్, జునైద్, అమన్, అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

దాడులను అరికట్టాలి

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను అరికట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కె.శ్వేతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన గత 11 ఏళ్లలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోయామయన్నారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతోందన్నారు. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయన్నారు. వెంటనే ఆయా దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు టి.రామకృష్ణ, తలారి రంగా, నీలూరి రాజా, హబీబి, అంజనప్ప, తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దవడుగూరు



పత్తిపంటను పరిశీలిస్తున్న కలెక్టర్

మండలంలోని వీరన్నపల్లి గ్రామం వద్ద పుల్లేటి వంతెన నిర్మాణ పనులను కలెక్టర్ ఓ.ఆనంద్ మంగళవారం పరిశీలించారు. చిత్తూరు నుండి పామిడి వరకు 6/3 కిలోమీటరు నుండి 6/51 కిలోమీటరు వరకు వంక మీదుగా చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పిఎంజిఎస్‌వై ఫేజ్-3 కింద 16.75 కోట్ల రూపాయలతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పని పురోగతిని, ఖర్చు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, తహసీల్దార్ ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎంపిడిఒ, తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన : మండలంలోని కొండూరు సమీపంలో రైతులు సాగు చేసిన పత్తి పంటను కలెక్టర్ పరిశీలించారు. ఇక్కడి రైతులు పిజిఆర్ఎస్ లో కొన్ని సమస్యలు తీసుకురాగా, వాటిని పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా ఆయన పలు పంటలను పరిశీలించి దిగుబడులు, ధరలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఉషారాణి, ఎంపిడిఒ బారన్‌సాహెబ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ ఆంజనేయులు, పంచాయితీరాజ్ జెఇ లక్ష్మిదేవి, సర్పంచి ఆదినారాయణ, పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులు మధు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంపై దాడి సిగ్గుచేటు

ప్రజాశక్తి-పుట్లూరు

హిందూపురంలో వైసిపి కార్యాలయంపై కూటమి నేతలు దాడి చేయడం సిగ్గుచేటని వైసిపి జిల్లా కార్యదర్శి రమణయాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. కూటమి నాయకులు రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తురన్నాన్నారు. రాజకీయాల్లో అధికారం ఎప్పుడూ సొంతం కాదనే విషయాన్ని గ్రహించాలని సూచించారు. హిందూపురం ప్రజలు స్వర్గీయ రామారావుపై అభిమానంతో బాలకృష్ణని శాసనసభ్యునిగా ఎన్నుకుంటే ఆయన మాత్రం హిందూపురానికి అతిథి పాత్ర పోషించడం గమనార్హం అన్నారు. హిందూపురం నియోజకవర్గ ప్రజలతోపాటు అభివృద్ధిని గాలికి వదిలేసిన విషయాన్ని ప్రశ్నిస్తే వైసీపీ నాయకులు, కార్యాలయాలపై దాడి చేయించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. త్వరలోనే కూటమి నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : ఎస్‌టియు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గొంచిరెడ్డిపల్లి, ఎర్రకొండాపురం, నాగిరెడ్డిపల్లి, భైరసముద్రం, బ్రహ్మసముద్రం, ఎర్రప్పదొడ్డి, ఎరడికెర, వెస్ట్ కోడిపల్లి, మాముడూరు, కోనాపురం, పాలవెంకటాపురం, తదితర పాఠశాలల్లో ఎస్‌టియు సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులకు ఛైల్డ్‌కేర్ లీవ్ జీవో విడుదల చేయాలని, ఆర్థిక బకాయిలు చెల్లించాలని, సర్వీస్ రూల్స్ పరిష్కరించి ఉద్యోగోన్నతులు ఇవ్వాలని, 11వ పిఆర్‌సి బకాయిలు, 12వ పిఆర్‌సి కమిషన్‌ను నియమించి 30శాతం ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా నాయకులు సుధాకర్, బ్రహ్మసముద్రం నాయకులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు చేయిస్తున్న ఎస్‌టియు నాయకులు